# యూరియా కోసం రైతుల గోస

- పట్టించుకోని ప్రభుత్వం
- రైతులకు ఎంత అవసరమో అంత అందించలేక పోవడం సిగ్గుచేటు
- రైతులను అష్టకష్టాలు పెడుతున్న కాంగ్రెస్
- కనీస అవసరాలకు యూరియా సిద్ధం చేయడం లేదు
- వ్యాపారులకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న ప్రభుత్వం
- రాష్ట్ర మొత్తంలో యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలం
- వెంటనే రైతులకు యూరియా ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం
- రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు రాగి రాములు



**రామయంపేట్ ఆగస్టు 21 (సిరి న్యూస్):** రాష్ట్ర మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని, వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వాన్ని స్థాపింప చేస్తామని బిజెపి కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు అన్నారు. రామాయంపేట మండల పరిధిలో వ్యవసాయ సహకార కార్యాలయం వద్ద గత ఐదారు రోజులుగా రైతులకు యూరియా అంధక ఇబ్బంది పడుతున్న సందర్భంగా రామాయంపేట మండల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో గంటసేపు ధర్నా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కనీస జ్ఞానం లేని ప్రభుత్వం ఎంత అవసరమైన యూరియాను తయారుచేసి అందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న వైఖరి అహంకార పూరితమైందన్నారు. యూరియా కోసం గత ఆరు రోజులు గా మండలంలోని రైతులు వ్యవసాయ కమిటీ కార్యాలయం ముందు పడిగా పూలు పడుతున్న ఏ మాత్రం వారికి సహకారంగా యూరియా అందించకపోవడం శోచనీయమన్నారు. వృద్ధ రైతులు మహిళా రైతులు ఎందరో యూరియా కోసం ఇక్కడ నాన కష్టాలు పడుతున్నారని ఆయన అన్నారు. దుకాణాల వద్ద 7.65 లక్షల కానీ రాష్ట్ర ప్రభుత్వం సరైన అవగాహన లేక పట్టించుకోలేక సృష్టించారు. అక్క చెల్లెలు రైతులు తిండి లేక పట్టించుకోరేమని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయదారులను రోడ్డుమీదికి తేవడం దీనికి తగిన శాస్తి జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పడిగాపులు పడుతున్న రైతు నరసింహులు చేస్తున్న అన్యాయమని వాపోయాడు ప్రతిరోజు దొంగల ధర్మారం గ్రామం నుంచి తల్లి చెల్లి తో కూడా వచ్చిన పిడికెడుయూరియా ప్రభుత్వం ద్వారా అందించలేదని దుయ్యబట్టారు. ఇక్కడ దుకాణదారులకు అధికారులకు ప్రభుత్వానికి దొంగ సోపతి ఏర్పడిందని రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుయ్యబట్టాడు. మహిళ రైతులను వృద్ధ రైతులను ప్రభుత్వము అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన వాపోయాడు. ఈ ధర్నా కార్యక్రమంలో నవీన్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్. ఉపాధ్యక్షుడు వడ్ల శ్యామ్. లక్ష్మణ్. కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య. మండల అధ్యక్షుడు శివ లాల్ నాయక్. బిజె వైఎం అధ్యక్షుడు శేఖర్. బూత్ అధ్యక్షురాలు మైలారం శ్యామల. నరేష్ నాయక్. లింగాపూర్ రావుల బాలరాజ్. ఎస్ రెడ్డి. కాసుల స్వామి. భాను. బాబు. రజినీకాంత్. చందు. సిద్ధరాములు. ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

- యూరియా కోసం ఎవరు ఆందోళన చెందవద్దు
- అందరికి సరిపడా యూరియా అందుబాటులో...
- మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ



**వెల్దుర్తి ఆగస్టు 21 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల గోదామును తహసిల్దార్ బాల లక్ష్మి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీతో కలసి తనిఖీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేయవద్దని, వచ్చేనెలకు కుడా కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో రైతులకు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుందని, అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు.రైతులు వచ్చే సెప్టెంబర్ నెల యూరియా కోసం అదే నెలలో కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుందన్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని, రైతులు యూరియా కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డుతో పాటు తమ పట్టా పాస్ బుక్కుల జిరాక్స్ కాపీని తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో చవితి జరుపుకోవాలి

- డీజేలకు అనుమతి లేదు
- ఎస్సై శంకర్



**అల్లాదుర్గం. ఆగస్టు 21 (సిరి న్యూస్) :** ప్రశాంత వాతావరణంలో కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై శంకర్ సూచిం చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శాంతి సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక విగ్రహాల ప్రతిష్టకు పోలీసులు అనుమతి తప్పని సరి అని, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక చవితి పండుగ నుండి నిమజ్జనం వరకు ఉత్సవ కమిటీ బాధ్యత తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ కోసం విద్యుత్ అధికారుల పర్మిషన్ కంపల్సరీ తీసుకోవాలని, మండపాల వద్ద డీజీలకు అనుమతి లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉత్సవ కమిటీ పాటించాలని, శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డీజే ఆపరేటర్లనకు పోలీస్ స్టేషన్లో నోటీసు అందించి డీజే అనుమతి లేదని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బందితోపాటు, నాయకులు బలరాం, సురేష్ గౌడ్, దశరథ్, నాగయ్య, రాములు, తదితరులున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే నమస్తే గోమారం కార్యక్రమం

- నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి



**శివంపేట్ ఆగష్టు 21 ( సిరిన్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం నమస్తే గోమారం అనే కార్యక్రమాన్ని గురువారం గోమారం గ్రామంలో ప్రారంభించారు. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గోమారం గ్రామంలో ప్రతి వీధిని తిరుగుతూ గ్రామ ప్రజల మౌలిక వసతులు, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, తాగునీరు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా లేవా అనేది తెలుసుకున్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఇల్లు రాలేదని మహిళామణులు నమస్తే గోమారం కార్యక్రమంలో తెలిపారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి అనాది కాలంలోనే నిరుపేదలకు ఇల్లు వచ్చాయని అన్నారు. వచ్చే మూడు సంవత్సర కాలంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం ఇస్తుందని అన్నారు. గోమారం గ్రామము ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామం మొత్తం పర్యటించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 38 లక్షలు ఆరు నెలల కాలంలోనే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మరియు నియోజకవర్గ నిధుల నుండి గోమారం గ్రామమును అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోమారం మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఉమా లక్ష్మీకాంతం, కమలాపూల్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, గోమారం మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, గోమారం మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, శివంపేట్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.